ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

గిర్మాజీపేట, డిసెంబర్ 3 : ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసులు, అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల పరిశీలకులు షణ్ముగరాజన్, అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఆదివారం ఉదయం 6గంటలకు తెరిచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టామని, తర్వాత ఈవీఎంల లెక్కింపు మొదలుపెట్టినట్లు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశామని ప్రకటనలో పేర్కొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

మడికొండ, డిసెంబర్ 3 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన వరంగల్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగింది. ధర్మసాగర్ ఎస్సై ఫిలిప్ రాజు కథనం ప్రకారం.. మడికొండ శివారులోని ఇండస్ట్రియల్ ఏరియాలో పని చేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ద్విచక్ర వాహనంపై రాంపూర్‌కు వెళ్తున్నారు. అయితే రాంపూర్ క్రాస్ వద్ద వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రగాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ధర్మసాగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మైలారంలో..

గణపురం : మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయి కిరణ్, పవన్ కల్యాణ్ బైక్‌పై బుద్దారంలోని తమ బంధువుల ఇంటి గృహ ప్రవేశానికి వెళ్లారు. కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్తుండగా, మైలారం గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో వీరి బైక్‌ను లారీ ఢీకొట్టింది. దీంతో సాయికిరణ్(22) అక్కడికక్కడే మృతి చెందగా, పవన్ కల్యాణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, జౌట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9000800927, 9963415295. NTW-00

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314461

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-314353

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ॥గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512. NT-313035

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పల్లా గెలుపుతో మిన్నంటిన సంబురాలు

పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జనగామ రూరల్, డిసెంబర్ 3 : బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుతో సంబురాలు మిన్నంటాయి. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకర్గాల నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి విజయం సాధించడంతో నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. కడియం, పల్లాకు పూలమాలు వేసి జైకొట్టారు. పలువురు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండలాధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెంబర్తి కౌంటింగ్ కేంద్రం వద్ద విజయ సంకేతం చూపుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అంతర్జాతయ దివ్యాంగుల దినోత్సవంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

దివ్యాంగుల సంక్షేమం అందరి బాధ్యత

కృష్ణకాలనీ, డిసెంబర్ 3 : దివ్యాంగుల సంక్షేమం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 వేల మంది దివ్యాంగులకు న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన దివ్యాంగులు హెల్త్ కార్డులు, ట్రైన్ పాసులు ఇవ్వాలని, అలాగే జీవనోపాధి కోసం షాపులు ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత అధికారుల నుంచి అనుమతి ఇప్పించాలని జడ్జిని కోరగా సాయం చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు, ఎదులాపురం శ్రీనివాస్, కాళీదాసు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపించాయి

- **బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**
- **అదే నమ్మకంతో పనిచేస్తాం : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**

భద్రాచలం, డిసెంబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపించాయని బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం కుటుంబ సమేతంగా భద్రాచలం రామయ్యను దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. తనకు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఎన్నడూ పార్టీని వీడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

అనంతరం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తాత మధుసూదన్ మాట్లాడుతూ.. సౌమ్యుడైన డాక్టర్ తెల్లం వెంకట్రావును నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలుపుకుంటూ పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, నాయకులు గూడపాటి శ్రీనివాస్, ఎండీ నవాబ్, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, మామిడి పుల్లారావు, నక్కా ప్రసాద్, మల్లెల లోకేశ్, దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మహిళా నాయకులు గంగా భారతి, ఒగ్గు అనురాధ, కేతినేని లలిత, మానె కమల తదితరులు పాల్గొన్నారు.

సంబురాల్లో పాల్గొన్న పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు

మొదటిసారిగా అసెంబ్లీకి కౌశిక్..

హుజూరాబాద్, డిసెంబర్ 3 : హుజూరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్‌రెడ్డి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెడుతున్నాడు. వీణవంకకు చెందిన ఆయన 2009లో కాంగ్రెస్‌లో చేరారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి బీఆర్ఎస్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు గట్టి పోటీ ఇచ్చారు. 2021లో బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ ఆశీస్సులతో 2021 డిసెంబర్ 22న ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2023 మార్చి 4న ప్రభుత్వ విప్‌గా నియామకయ్యారు. అప్పటి నుంచి ప్రజలతో మమేకమయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సమీప బీజేపీ ప్రత్యర్థి ఈటల రాజేందర్‌పై గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. కొద్దిసేపటి తర్వాత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సతీ సమేతంగా హుజూరాబాద్‌కు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంతాచారి చిత్రపటాన్ని పట్టుకొని శ్రీకాంతాచారి అమర్ హై అంటూ నినాదాలు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తానని ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి స్పష్టం చేశారు. తన భార్య శాలినికి, పలువురు నాయకులకు, కార్యకర్తలతో గులాబీ కుంకుమ జల్లుకుని వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు.

వడ్డేపల్లి వంద ఫీట్ల రోడ్డులో చెట్ల కొమ్మలు నరికి పడేసిన అధికారులు

చెట్లను నరికారు.. కొమ్మలను వదిలారు..

కాజీపేట, డిసెంబర్ 3 : కాజీపేట 61వ డివిజన్ పరిధి వడ్డేపల్లి వంద ఫీట్ల రోడ్డులో ఏపుగా పెరిగిన చెట్లను ట్రాన్స్‌కో సిబ్బంది ఇటీవల నరికి వేశారు. కానీ, ఆ కొమ్మలను తొలగించడం మరిచారు. ట్రాన్స్‌కో అధికారులు గతంలో వంద ఫీట్ల రోడ్డులో వడ్డేపల్లి బండ్‌కు ఆనుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దాని చుట్టూ, విద్యుత్ వైర్ల కింద భారీగా చెట్లు పెరిగాయి. దీంతో విద్యుత్ సిబ్బంది మూడు రోజుల క్రితం వాటిని నరికి వేశారు. కానీ, వాటి కొమ్మలను అక్కడే పడేశారు. దీంతో ప్రయాణికులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వంద ఫీట్ల రోడ్డు కావడంతో ఆ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటోంది. దీనికి తోడు మూడు రోజులుగా ఆ రోడ్డులోని సెంట్రల్ లైటింగ్ వెలుగక పోడంతో ఆ ప్రాంత మంత చీకటిగా కనిపిస్తోంది. ఈ క్రమంలో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధకారులు స్పందించిన, చెట్ల కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

నర్సంపేట, డిసెంబర్ 3: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం పడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయంలో పదునెట్టాంబడికి పూజలు చేశారు. అయ్యప్పస్వామికి అర్చకుల చేతులమీదుగా అభిషేకం నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోష చేశారు. అయ్యప్ప స్వామికి మాలధారులు పూజలు, భజనలు చేశారు. అయ్యప్ప శరణుఘోషతో ఆలయం మార్మోగింది. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, తోట సంపత్‌కుమార్, శింగిరికొండ వేణుగోపాల్, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప పడిమెట్లకు పూజలు చేస్తున్న భక్తులు